క్లుప్తంగా

కల్యాణ మండపానికి శ్రీకారం



శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ రామధర్మజ

మాడుగుల : స్థానిక మోదమాంబ కాలనీలో కల్యాణ మండపం నిర్మాణానికి ఎంపీపీ వేమవరపు రామధర్మజ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు కృషితో, ఎంపీ సత్యవతి రూ.35 లక్షలు మంజూరు చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉపసర్పంచ్ శ్రీనాదు శ్రీనివాసరావు, ఎంపీటీసీలు పొలిమేర విజయలక్ష్మి, కుక్కర మహేశ్వరి, కోఆప్షన్ మెంబర్ షేక్ ఉన్నీషా, పార్టీ పట్టణ అధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనువాసరావు పాల్గొన్నారు.

సర్వే రాళ్ల ఏర్పాటు



జెడ్.కొత్తపట్నంలో ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేస్తున్న సర్వే రాళ్లు

రావికమతం : జెడ్.కొత్తపట్నం గ్రామంలో సమగ్ర భూ రీసర్వే క్యాక్రమం పూర్తయ్యింది. తహసీల్దార్ మహేశ్వరరావు సోమవారం రీసర్వేను పరిశీలించారు. రీ సర్వే పూర్తయిన దృష్ట్యా అన్ని భూములకు హద్దులు నిర్ణయించారు. ఆపై ప్రభుత్వ భూములలో సర్వే రాళ్లను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మహేశ్వరరావు, సర్వేయర్ సత్యానారాయణ, ఆర్‌ఐ సతీష్, చినబ్బాయి, రెవెన్యూ, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

మూడు బోర్లు మంజూరు



పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు

రోలుగుంట: మండలంలోని కొవ్వూరు గ్రామానికి ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ రైతుల కళ్లాల వద్ద మూడు బోర్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేశారు. ఈ నిధులతో ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు సోమవారం కొట్టే రమణ కళ్లాల వద్ద భూమి పూజ చేసి రిగ్గు పనులు ప్రారంభించగా, మాసాడ, మలసాల వారి రైతుల కళ్లాల వద్ద సర్పంచ్ కాంతమ్మ ఈ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా కళ్లాల వద్ద రైతులు తమ అభ్యర్థన మేరకు బోర్లు ఏర్పాటు చేయడంలో కృషి చేసిన ఎంపీపీ కాంతమ్మకు, నిధులు మంజూరు చేసిన ధర్మశ్రీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ అప్పలనాయుడు, కన్వీనర్ వై.బాబూరావు, నీటి సంఘం మాజీ డైరెక్టర్ చందక నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్బీకేల్లో జీడి పిక్కలు కొనుగోలు చేయాలి



ఆందోళన చేస్తున్న గిరిజన రైతులు

రావికమతం : రైతు భరోసా కేంద్రాల్లో జీడి పిక్కలు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ డోలవానిపాలెం, కొట్నాబిల్లి గ్రామాల గిరిజన రైతులు సోమవారం ఆందోళన చేశారు. ఆయా గ్రామాల్లో సుమారు 300 ఎకరాల్లో 200 మంది రైతులు జీడిమామిడి తోటలు సాగు చేస్తున్నారు. అయితే దళారులు సరైన ధర ఇవ్వట్లేదని, ప్రభుత్వమే సమీప ఆర్బీకే కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని కోరుతూ డోలవానిపాలెంలో ఆందోళన చేశారు.

నేరాల నియంత్రణకు చర్యలు

నాతవరం : రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నియంత్రణపై దృష్టిసారించినట్టు నర్సీపట్నం రూరల్ సీఐ పి.రమణయ్య తెలిపారు. నాతవరం పోలీస్ స్టేషన్‌ను సోమవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ఇటీవల సరిహద్దు, భార్యాభర్తల ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నట్టు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు వాహన తనిఖీలు, బారికేడ్లు, దొంగతనాల నివారణకు ప్రధాన కూడళ్లు, బ్యాంకులు, బంగారు దుకాణాలు, జనసంచారం అధికంగా ఉండే ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.

ఇంటింటా భవిష్యత్తుపై భరోసా



మాడుగులలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో సర్పంచ్ కళావతి



ఎ.కొత్తపల్లిలో జెడ్పీటీసీ కర్రి సత్యం, పార్టీ మండల అధ్యక్షుడు బూరె బాబురావు తదితరులు



కేజే పురంలో సర్పంచ్ జామి రమణబాబు, పీఏసీఎస్ అధ్యక్షుడు కాళ్ల రాము తదితరులు

మాడుగుల రూరల్ : జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా సోమవారం గ్రామాల్లో గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ ప్రజాప్రతినిధులు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరించారు. మేజర్ పంచాయితీ కె.జె.పురంలో గ్రామ సర్పంచ్ జామి రమణబాబు, పీఏసీఎస్ అధ్యక్షుడు కాళ్ల రాము సారథ్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రచారం చేశారు. ఇళ్లకు స్టిక్కర్లు అతికించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కాళ్ల అప్పలనాయుడు, ఆదారి కన్నారావు, మాజీ సర్పంచ్ పెంటకోట అప్పారావు, ఆదారి శంకరావు, సచివాలయ కన్వీనర్ పిళ్లా వరాహలక్ష్మి, ఎం.వి.సత్యానారాయణ పాల్గొన్నారు. తాటిపర్తి పంచాయతీ బిల్లలపాలెంలో మాజీ సర్పంచ్ అల్లంగి సంజీవిరావు సారథ్యంలో కార్యక్రమం నిర్వహించారు.

దేవరాపల్లి : పెదనందిపల్లి, ఎ.కొత్తపల్లి గ్రామాలలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ కర్రి సత్యం, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూరె బాబురావు, మండల మహిళ అధ్యక్షురాలు రొంగలి నారాయణమ్మ, జేసీఎస్ మండల కన్వీనర్ కె.వి.రమణ పాల్గొన్నారు. దేవరాపల్లిలో మాజీ ఎంపీపీ భాస్కరరావు, కొప్పల వెలమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డా.వరదపురెడ్డి సింహాచలంనాయుడు, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, సచివాలయ కన్వీనర్లు రమాదేవి, మురళీకృష్ణ, ఆతవ మహేష్ పాల్గొన్నారు.

నాతవరం : మండలంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా సోమవారం గునుపూడిలో సర్పంచ్ వేమల సూర్యనారాయణమూర్తి, ఎంపీటీసీ సభ్యులు పోలుపర్తి వెంకటరమణ, మాజీ సర్పంచ్ పోలుపర్తి చిట్టిబ్బాయ్ అధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లారు. గృహసారథులు, వలంటీర్లతో కలిసి గత, ప్రస్తుత ప్రభుత్వాల మధ్య వ్యత్యాసాన్ని వివరించారు. వారి అనుమతిలో స్టిక్కర్లు అతికించారు. మిస్డ్ కాల్ ద్వారా పార్టీకి మద్దతు ప్రకటించేలా చేశారు. ఏపీ పురంలో మాజీ సర్పంచ్ రెడ్డి సత్యానారాయణ అధ్వర్యంలో గృహసారథులు, వలంటీర్లు ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

కె.కోటపాడు : లంకవానిపాలెం సర్పంచ్ వేచలపు దొరబాబు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నెక్కల గోపి, దాసరి శ్రీనివాస్, గృహసారథులు, సచివాలయ కన్వీనర్, వలంటీర్లు పాల్గొన్నారు. కె.కోటపాడులో నాలుగవ రోజు అన్ని గ్రామాల్లోను జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు.

గొలుగొండ : ఎంపీపీ గజ్జలపు మణికుమారి, జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, మండల వైఎస్సార్‌సీపీ పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యన్నారాయణ ఆధ్వర్యంలో గుండిపాల పంచాయతీ శివారు గ్రామం అయిన జి.కొత్తూరులో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా ప్రతీ గడపకు వెళ్లి అభిప్రాయం తెలుసుకున్నారు. మండల సచివాలయం కన్వీనర్ల సంఘం అధ్యక్షుడు పాణీకాంతారామ్, స్థానిక ఎంపీటీసీ కొరుప్రోలు నూకరత్నం పాల్గొన్నారు.

మాడుగుల : మాడుగుల సర్పంచ్ యడ్ల కళావతి గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లుతో కలిసి ఇంటింటికి వెళ్లి సంక్షేమ లబ్ధిని ప్రజలుకు వివరించారు. సెగ్మెంటు 1 పరిధిలో ఎంపీటీసీ పోలిమేర విజయలక్ష్మి ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు.

మాకవరపాలెం : తామరం కామేశ్వరీనగర్‌లో సోమవారం తూర్పుకాపు సంఘ మండల అధ్యక్షుడు గొంతిన హరిబాబు గృహసారథులు, వలంటీర్లతో ఇంటింటికీ తిరిగారు. మా నమ్మకం నువ్వే జగన్ అంటూ ముద్రించిన స్టిక్కర్లను అతికించారు

నర్సీపట్నం : మున్సిపాలిటీ పరిధిలోని 12, 16, 19 వార్డుల్లో సచివాలయ కన్వీనర్ తమరాన శ్రీను, పట్టణ పార్టీ అధ్యక్షులు ఏకా శివ, కౌన్సిలర్లు బోడపాటి సుబ్బలక్ష్మి, వీరమాచినేని జగదీశ్వరి, బయపురెడ్డి చినబాబు, పార్టీ నాయకులు సుర్ల చంద్రశేఖర్, పెట్ల చిన అప్పలనాయుడు ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం జరిగింది.

రోలుగుంట : జానకిరాంపురంలో కొప్పుల వెలమ స్టేట్ డైరెక్టర్ టి.వి.రమణ, సర్పంచ్ లగుడు కృష్ణంనాయుడు ఆధ్వర్యంలో గృహసారథులు, కన్వీనర్లతో కలసి ఇంటింటా తిరిగి మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లు అతికించారు. సంక్షేమ పథకాలు పొందుపరచిన కరపత్రాలను ప్రజలకు అందించి, గత, ప్రస్తుత ప్రభుత్వం మధ్య వ్యత్యాసాలను వివరించారు.

'గడప గడప'లో వెల్లువెత్తిన ఆనందం

- ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే మీ ఇంటికి వచ్చాను
- జన్నవరం గడప గడపలో ధర్మశ్రీకి నీరాజనం పట్టిన ప్రజలు



జన్నవరంలో మహిళలతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ధర్మశ్రీ

చోడవరం : గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు, స్థానిక సమస్యలు తెలుసుకునేందుకు వచ్చిన ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీకి ప్రజలు నీరాజనం పట్టారు. ప్రభుత్వం ద్వారా తమకు అందిన సాయాన్ని చెప్పి, ఆనందం వ్యక్తం చేశారు. సోమవారం జన్నవరంలో ధర్మశ్రీ పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి వలంటీర్ల పనితీరు, ప్రభుత్వ పథకాలు ఎలా అందుతున్నాయి, స్థానిక సమస్యలు ఇలా పలు అంశాలపై ఆరా తీశారు. ప్రభుత్వం ద్వారా స్థానికులు పొందిన లబ్ధిని వివరించారు. తమకు ఇంటి స్థలాలు మంజూరు కాలేదని చెప్పడంతో వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి, వివరాలను అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందివ్వడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజావసరాలు తీర్చడమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం దెబ్బతిన్న పెద్దేరు నది ఒడ్డును ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. దెబ్బతిన్న పెద్దేరు గట్టును వెంటనే పటిష్టపరచాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. గ్రామ సర్పంచ్ సన్యాసినాయుడు, మాజీ సర్పంచ్ సాలాపు శ్రీనివాసరావు, ఎంపీపీ గాడి కాసు, మండల అధ్యక్షుడు దొడ్డి వెంకట్రావు, ఎంపీడీవో చైతన్య, తహసీల్దార్ తిరుమలరావు, ఇంజినీరింగ్ అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఎంపీటీసీ సభ్యులతో ధర్మశ్రీ భేటీ



రావికమతం మండల పరిషత్ సమావేశ మందిరంలో సూచనలు చేస్తున్న ధర్మశ్రీ

రావికమతం : ఈ నెల 13న నిర్వహించనున్న మండల సర్వసభ్య సమావేశానికి సభ్యులంతా హాజరుకావాలని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ కోరారు. సోమవారం రావికమతం వచ్చిన ఆయన ఎంపీటీసీ సభ్యులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. గ్రామాల్లో సమస్యల్ని గుర్తించి, సభ దృష్టికి తీసుకొచ్చి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల రాజు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ముక్కా మహాలక్ష్మినాయుడు, మండల సచివాలయ కన్వీనర్ కంచిపాటి జగన్నాథరావు, డీసీఎంఎస్ డైరెక్టర్ గుమ్ముడు సత్యదేవ, ఎంపీడీవో వెంకన్నబాబు పాల్గొన్నారు.

సీకేడీయూ రోగికి రూ.10 వేలు పింఛన్

మాడుగుల : దీర్ఘకాలిక వ్యాధి(సీకేడీయూ)తో బాధపడుతున్న మాడుగుల గ్రామానికి బొబ్బాది లక్ష్మికి సోమవారం ఎంపీపీ వేమవరపు రామధర్మజ రూ.10 వేలు పింఛను అందించారు. బాధితురాలు లక్ష్మి 14 ఏళ్ల నుంచి విశాఖ కేజీహెచ్‌లో నెలకు మూడు ప్యాకెట్ల రక్తాన్ని మార్పిడి చేసుకుంటూ వస్తోంది. భర్త వ్యవసాయ కూలి. వైద్యం కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి. ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు దృష్టికి ఎంపీపీ రామధర్మజ తీసుకెళ్లారు. ఆయన వెంటనే రూ.10 పింఛన్ కొత్తగా మంజూరు చేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉపసర్పంచ్ శ్రీనాదు శ్రీనివాసరావు, ఎంపీటీసీలు పోలిమేర విజయలక్ష్మి, కుక్కర మహేశ్వరి, కోఆప్షన్ సభ్యులు షేక్ ఉన్నీసా బేగం, వార్డు మెంబరు శీలామంతుల జ్యోతి, సచివాలయ మండల కన్వీనర్ బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు ఎడ్ల హేమంత కుమార్, వలంటీర్‌లు పాల్గొన్నారు.



లక్ష్మికి పింఛన్ అందిస్తున్న ఎంపీపీ రామధర్మజ

డిప్యూటీ సీఎంను కలిసిన 'బార్' కార్యవర్గం



డిప్యూటీ సీఎంతో బార్ అసోసియేషన్ కార్యవర్గం

దేవరాపల్లి : చోడవరం బార్ అసోసియేషన్ నూతన పాలకవర్గ సభ్యులు డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడును సోమవారం తారువ క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఆయన అభినందించారు.

ఆధునిక సాంకేతికతతో మెరుగైన అవకాశాలు

చోడవరం రూరల్: గ్రామీణ విద్యార్థులకు సైతం డ్రోన్ టెక్నాలజీ, వర్చువల్ రియాలిటీ, 3డీ ప్రింటింగ్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అటల్ ఆవిష్కరణల విభాగం ద్వారా కృషి చేస్తుందని ప్రోసోల్ మైండ్స్ సీఈవో ఫయాజ్ అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఆధునిక సాంకేతికత వినియోగంపై మూడు రోజుల వర్క్‌షాప్‌ను సోమవారం ప్రిన్సిపాల్ కె.రామచంద్రరావు ప్రారంభించారు. ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులు నూతన సాంకేతికతను అలవరచుకుని, ఉత్తమ అవకాశాలు పొందాలని ప్రిన్సిపాల్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ కె.కిరణ్‌కుమార్, ఫిజిక్స్ విభాగాధిపతులు రఫీయుద్దీన్, రాంబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు డాక్టర్ లక్ష్మి, మంగమ్మలు మాట్లాడారు.



వర్కుషాప్ గురించి వివరిస్తున్న ప్రోసోల్ మైండ్స్ సీఈవో ఫయాజ్

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

రావికమతం : రావికమతం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు పీవో పుష్పదేవి సోమవారం తెలిపారు. ప్రాజెక్టు పరిధిలో అంబేరుపురం-2, బుచ్చెయ్యపేట-1, రాజుపాలెం రావికమతం-4, గుర్రంపేట ఖాళీలకు 17లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

రోలుగుంట : మండలంలోని బుచ్చింపేట పంచాయితీ శివారు గుర్రంపేట అంగన్‌వాడీ కేంద్రం కార్యకర్త పోస్టుకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్టు ప్రాజెక్టు ఉద్యోగి ఎస్.పుష్పాదేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నుంచి దరఖాస్తుల్ని స్వీకరిస్తున్నామని, తుది గడువు ఈ నెల 17వ తేదీగా పేర్కొన్నారు. గడువు లోపు అభ్యర్థులు పోస్టు ద్వారా లేదా నేరుగా తమ కార్యాలయానికి దరఖాస్తుల్ని అందించాలని కోరారు.

సరిహద్దు రాళ్ల పనులు వేగవంతం కావాలి

మాకవరపాలెం : రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో సరిహద్దు రాళ్లు వేసే పనులను వేగవంతం చేయాలని నర్సీపట్నం ఆర్డీవో జయరాం ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం సాయంత్రం సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు రీసర్వే పూర్తయిన గ్రామాల్లో సర్వే రాళ్లు వేసే ప్రక్రియ, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. రేపటి నుంచి మాకవరపాలెం, సీతన్నఅగ్రహారం, పి.పి.అగ్రహారంలో సరిహద్దు రాళ్లు వేసే కార్యక్రమం చేపట్టనున్నట్టు తహసీల్దార్ ప్రసాదరావు తెలిపారు. కార్యక్రమంలో డీటీ కృష్ణమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలపై టీడీపీ ధర్నా

నర్సీపట్నం/నాతవరం : విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ టీడీపీ నాయకులు విద్యుత్ సబ్‌స్టేషన్ల వద్ద సోమవారం ధర్నా చేశారు. పెంచిన చార్జీలు తగ్గించాలని నినాదాలు చేశారు. ధర్నాలో జెడ్పీటీసీ రమణమ్మ, నర్సీపట్నం, గొలుగొండ, నాతవరం మండల పార్టీ అధ్యక్షులు లాలం శ్రీరంగస్వామి, అడిగర్ల అప్పలనాయుడు, నందిపల్లి వెంకటరమణ, కౌన్సిలర్లు మధు, శ్రీకాంత్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు కరక సత్యనారాయణ, పారుపల్లి కొండబాబు పాల్గొన్నారు.

స్పందన అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

నర్సీపట్నం : స్పందన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ఆర్డీవో హెచ్.వి.జయరాం అధికారులను సూచించారు. రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో 22 అర్జీలు వచ్చాయి. ప్రజల నుంచి ఆర్డీవో వినతులు స్వీకరించారు. నర్సీపట్నం మండలం, గబ్బాడ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపి, సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామ మాజీ సర్పంచ్‌లు మాకిరెడ్డి దేవుడు, పి.గంగాభవాని, మాకిరెడ్డి పోతురాజునాయుడు, ఎంపీటీసీ మాకిరెడ్డి తాతమ్మ, రాజుబాబు, ఎం.సన్యాసినాయుడు, కె.లక్ష్మి, ఎం.సత్యనారాయణ ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. వికలాంగుల సంక్షేమ సంఘం కమ్యూనిటీ భవనం నిర్మాణానికి నర్సీపట్నంలో స్థలం ఇప్పించాలని కోరుతూ వికలాంగులు ఆర్డీవోకు విన్నవించారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఆర్డీవో జయరాం

ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం తగదు

నాతవరం : ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం చేయరాదని ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి హితవుపలికారు. సోమవారం నిర్వహించిన మండల సర్వ సభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కొన్ని శాఖల అధికారుల తీరుపై ఎంపీటీసీలు, సర్పంచులు అగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి సమావేశంలో సచివాలయాలు, ఆర్బీకేలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ల నూతన భవన నిర్మాణాలపై అడుగుతున్నామని, ఇప్పటికీ వాటిని పూర్తి చేయలేదని ఎంపీటీసీ తమరాన సత్యనారాయణ, సర్పంచ్ మిరపల వెంకటరమణ ఆక్షేపించారు. నియోజకవర్గంలో సచివాలయం నూతన భవనాన్ని తమ పంచాయతీలోనే ముందుగా ఎమ్మెల్యే గణేష్ ప్రారంభించారని, ఇప్పటికీ ఇంజినీరింగ్ అధికారులు ఎం బుక్ రికార్డు చేయకపోవడంతో బిల్లులు రాలేదన్నారు. పీకే గూడెం పంచాయతీలో రెవెన్యూ అధికారులు ప్రత్యేక కృషి వల్లే ఎల్‌పీసీలు ఇవ్వడంతో ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన జరుగుతున్నాయని సర్పంచ్ లగుడు నాగేశ్వరరావు అధికారుల్ని అభినందించారు. శాఖల వారీగా సంక్షేమం అభివృద్ధిపై అధికారులు వివరించారు. మండలంలోని లింకు రోడ్ల నిర్మాణానికు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని పీఆర్ జేఈ వెంకటేశ్వరమ్మ తెలిపారు. జగనన్న లే అవుట్లలో తాగునీటి వసతికి రూ.6.90 కోట్లు మంజూరైనట్టు ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ రాజేష్ వెల్లడించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇళ్లు మంజూరు చేస్తున్నట్టు జేఈ జోగారావు పేర్కొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ లక్ష్మణమూర్తి

కంటతడి పెట్టిన సర్పంచ్

సమావేశంలో ఎంబీ పట్నం సర్పంచ్ కొళ్ల ఝాన్సీ కంట తడి పెట్టారు. తనకు సచివాలయ ఉద్యోగులు కనీస గౌరవం కూడా ఇవ్వట్లేదని, దళిత సర్పంచ్ కావడంతో వివక్ష చూపితున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే పదవికి రాజీనామా చేయడం తప్ప, మరో గత్యంతరం లేదని వాపోయారు.

కార్యక్రమంలో ఎంపీడీవో లోకుల యాదగిరీశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యులు కాపారపు అప్పలనర్స, వైస్ ఎంపీపీలు పైల సునీల్, మైనం శ్రీనాగగోపి, కావు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ శిరుసుపల్లి నర్సింగరావు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ శెట్టి నూకరాజు, జేఈలు జయరాజ్, చంద్రమౌళి, గొలుగొండ ఐసీడీఎస్ సీడీపీవో శ్రీగౌరీ, వ్యవసాయాధికారి శైలజ, వెలుగు ఏపీఎం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేడు రోలుగుంటలో 'గడప గడపకు'

రోలుగుంట: మండల కేంద్రం రోలుగుంటలో మంగళవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ పోతల లక్ష్మీ రమణమ్మ అధ్వర్యంలో నిర్వహించనున్నట్టు పార్టీ సీనియర్ లీడర్ పోతల లక్ష్మీ శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పాల్గొంటారని పేర్కొన్నారు.